# యువత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం కోసం కృషి చేయాలి



**అనంతపురం ఆగస్టు 12 నవభూమి:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ అనుబంధ సంస్థ అయిన యూత్ ఆఫ్ భారత్ ఫౌండేషన్ ప్రగతి పదం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీలి వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మైభారత్ మీటింగ్ హాల్ నందు అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జి ఎల్ ఎన్ ప్రసాద్, మానసిక వైద్య నిపుణులు డా. గరుగు బాలాజీ, మై భారత్ ప్రోగ్రాం ఇన్చార్జ్ జీ. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే. జయ మారుతి, ఆన్ సెట్ మేనేజర్ సి. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను తెలుసుకొని ఆ లక్ష్యాలను చేరుకోవడం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.దేన్నైనా సాధించగలిగే శక్తి యువతలో ఉంది కావున ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా నిలబెట్టడం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.అలాగే తల్లిదండ్రి గురవుల పట్ల బాధ్యతాయుతంగా ఉండి, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయిలో ఎదగాలి అని పేర్కొన్నారు.ఈ రోజు యువకులే రేపటి మన దేశపు భవిష్యత్తు కాబట్టి యువత సక్రమమైన మార్గంలో ప్రయాణించి 2027 నాటికి వికసిత భారతదేశ కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.అలాగే ఈ కార్యక్రమం పాల్గొన్న యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వం చే జారీచేసిన ప్రశంసా పత్రాలను అతిథులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ఆఫ్ భారత్ ఫౌండేషన్ ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు వంశీ అంబరీష్, జ్యోతి ప్రసన్న, లీల శ్రీ, కృతిక, మల్లీశ్వరి ఎస్వీ డిగ్రీ కళాశాల %d% ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు యువతి యువకులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో అభయాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**దెందులూరు ఆగస్టు 12 నవభూమి. :** పూర్వభద్ర నక్షత్రం సందర్భంగా కార్యసిద్ధి ఆంజనేయస్వామి మంగళవారం కావడంతో పలు ఆంజనేయస్వామి అభయాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన ఉండ్రాజవరం అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సోమవరపుపాడు అభయాంజనేయ స్వామి ఆలయంతో పాటు ఏలూరులోని దత్తాశ్రమం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలోనూ భీమడోలు ఆంజనేయస్వామి ఆలయంలోనూ అభయాంజనేయ స్వామిని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజా స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలువురు భక్తులు దర్శించుకున్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసిన మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ



**దెందులూరు ఆగస్టు 12 నవభూమి:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతల పూడి అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను మర్యాదపూర్వకంగా కొక్కిరిగడ్డ జయరాజు కలిసి బొకేను అందజేశారు. వీరి తోపాటు డిసిసిబి చైర్మన్ మాజీ శాసనసభ్యులు, ఏలూరు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు బోకే ను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దెందులూరు నర్సింగ్ కళాశాలలో ముందుస్తుగా వివిధ రకాల కార్యక్రమాలు






**దెందులూరు ఆగస్టు 12 నవభూమి :** " ముఖ్యంగా ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా హర ఘుర్ తిరంగా కార్యక్రమంలో లి161లి అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీని నిర్వహించటం జరిగింది. బుధవారం జాతీయ జెండా నమూనాను విద్యార్థులకు చిత్ర లేఖన ఫోటీ కళాశాలలో నిర్వహించుట జరుగుతుంది. గురువారం స్వాతంత్ర్యదినోత్సవానికి ఒక్కరోజు ముందుగా దెందులూరు ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వద్ద సుమారు 6,000 జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరుగుతుంది. అయితే పై కార్యక్రమాల నిర్వహించుటకు గల కారణం, జాతీయ జెండాను ప్రతి ఒక్క భారతీయుడు గౌరవించాలి, అదేవిధంగా జాతీయ జెండా ప్రాధాన్యత అందరికి తెలియాలి. భారతీయులైన మనమందరం జాతీయ జెండాను గౌరవిద్దాం. ఈ కార్యక్రయం లో కాలేజీ కరస్పాడెంట్ నూకరాజుగారు, వారి సతీమణి పద్మ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాలో.... భాష్యం విద్యార్థుల హవా

### జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్స్

### రాష్ట్ర స్థాయికి ఎంపిక

**ఆదోని12, (నవభూమి ప్రతినిధి) :** యోగాలో జిల్లా స్థాయిలో భాష్యం పాఠశాలకు గుర్తింపు తెచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అభినందించారు. కర్నూల్ జిల్లా యోగాసనం స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ లో 9 వ తరగతి విద్యార్థి ధన్వి గోల్డ్ మెడల్ , 6 వ తరగతి విద్యార్థి శ్రీలౌక్య బ్రాంజ్ మెడల్ సాదించిన సందర్భంగా వారికి ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ సురేంద్రబాబు మాట్లాడుతూ యోగాలో తమ విద్యార్థులు అవార్డులు తీసుకురావడం తమకు ఎంతో గౌరవంగా ఉందని అన్నారు. కర్నూల్ జిల్లాలో ప్రథమ , తృతీయ స్థానాలు సంధించి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ కేశవ్ ను ప్రిన్సిపాల్ కొనియాడారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ భార్గవ్ పవన్ , హెచ్ఎం శిరీష, ఉపాధ్యా బృందం విజేతలను అభినందించారు.




## చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయీ బ్రాహ్మణ సాధికార సంఘం నాయకులు

- నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించినందుకు
- కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన నాయకులు





**దెందులూరు ఆగస్టు 12 నవభూమి. :** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బీసీల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ఎన్నికల హామీలు ఇచ్చిన హామీ ప్రకారం మా నాయీ బ్రాహ్మణులకు సెలూన్లకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తును అందించడమే కాకుండా కేశఖండన చేసే నాయి బ్రాహ్మణులకు నెలవారి వేతనం 25వేల రూపాయలు ఇచ్చిన ఘనత టిడిపి కూటమి ప్రభుత్వాన్ని దేనిని టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు, దెందులూరు నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సాధికార సంఘం నియోజవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ అన్నారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గం లోని విజయరాయి గ్రామంలో నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు మంచి చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం జిల్లా అధ్యక్షులు నాగరాజు నియోజవర్గ అధ్యక్షులు కొండా ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను కలిసి నాయి బ్రాహ్మణులకు ఇచ్చినామైన నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా బొకేతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొక్కిరిపాటి సురేష్, కొండపావులూరి శ్రీనివాస్, అన్నవరపు నాని ,కొప్పెర్ల దావీదు అన్నవరపు రామకృష్ణ, బత్తుల రామకృష్ణ, పలువురు నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఉన్నారు

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో పుట్టపర్తిలో నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీ సూపర్ సక్సెస్

- సూపర్ సిక్స్ హామీ సూపర్ చంద్రబాబు అంటూ
- కూటమి ప్రభుత్వానికి మద్దతుగా వందలాది ట్రాక్టర్లతో రైతులు ర్యాలీ




**అనంతపురం ఆగస్టు 12 నవభూమి:** అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కృతజ్ఞతలు తెలుపుతూ పుట్టపర్తిలో వందలాది ట్రాక్టర్లతో రైతులు పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం పుట్టపర్తి గణేష్ సర్కిల్ నుంచి సుమారు వందలాది మంది రైతులతో కలసి వందల సంఖ్యలో వచ్చిన ట్రాక్టర్లను వారు ప్రారంభించారు. ఈ రైతు ర్యాలీనీ గణేష్ సర్కిల్,సాయి ఆరామం ,ఆర్టీసీ డిపో ,చిత్రావతి రోడ్డు , కర్ణాటక నాగేపల్లి, జానకంపల్లి, బుక్కపట్నం, బుక్కపట్నం చెరువు కట్టపై,కొత్త చెరువు పట్టణం నెహ్రూ సర్కిల్, మీదుగా మార్కెట్ యార్డు వరకు రైతు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఇది రైతు సంక్షేమ



ప్రభుత్వమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ.3174 కోట్లు రైతు ఖాతాకు మంజూరు చేసామని తెలిపారు.సత్యసాయి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2,65,040 రైతులకు రూ.180 కోట్ల 87 వేలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందజేసినట్లు వెల్లడించారు.ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాతం గుర్తు పెట్టుకుని కృతజ్ఞత చెప్పాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలను 98 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ను జీవితాంతం గుండెల్లో పెట్టుకోవాలని కోరారు. రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు.

## ఓ నాయకుడు యూట్యూబ్ ఛానల్స్ ద్వారా దుష్ప్రచారం చేస్తున్నాడు



**అనంతపురం ఆగస్టు 12 నవభూమి:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా.. దానిని నాకు ఆపాదిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇక నుంచి వాటిని సహించేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వార్నింగ్ ఇచ్చారు. మూడు రోజుల క్రితం నగరంలోని సాయినగర్ 6వ క్రాస్ లో అస్రా ఆప్టికల్స్ పై దాడి చేసింది నా మనుషులేనని, నేనే చేయంచానని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేశారన్నారు. అయితే ఇప్పుడు పోలీసులు అసలైన నిందితులను అరెస్ట్ చేశారన్నారు. వీరిలో ఏ ఒ?క్కరు అర్బన్ నియోజకవర్గానికి చెందిన వారు కాదని.. వారు నా అనుచరులు కాదని.. కనీసం నాకు పరిచయం కూడా లేదన్నారు. సంఘటన జరిగిన వెంటనే నిష్పక్షపాతంగా విచారించి.. చర్యలు తీసుకోవాలని చెప్పామన్నారు. పోలీసులు కూడా వెంటనే స్పందించి దాడి చేసిన వారిని అరెస్ట్ చేశారన్నారు. మరి నిన్నటి వరకు నా పై దుష్ప్రచారం చేసిన వారు ఏం సమాధానం చెబుతారన్నారు. అస్రా ఆప్టికల్స్ స్థల వివాదంలో నేనున్నాని కూడా ప్రచారం చేశారన్నారు. కానీ ఇందులో మైనార్టీ కుటుంబసభ్యులు కూడా ఎమ్మెల్యేకు సంబంధం లేదని చెప్పినా.. కొందరు వ్యక్తులు పదే పదే దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఆ నోళ్లన్నీ మూగబోయాయా అంటూ నిలదీశారు. మా పార్టీకి చెందిన ఒక నాయకుడు రెండు మూడు యూట్యూబ్ ఛానల్స్ ద్వారా ప్రతి నిత్యం విషం చిమ్ముతున్నారన్నారు. ఇది నా ప్రతిష్టకే కాకుండా పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలిగేలా ఉన్నాయన్నారు. ఏ చిన్న వివాదం జరిగినా ఎమ్మెల్యే మనుషులు అంటూ ఆరోపణలు చేస్తున్నారని.. దీని వెనుక ఎవరున్నారో నాకు తెలుసునన్నారు. ఇక నుంచి ఈ చిల్లర మాటలు, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని దగ్గుపాటి హెచ్చరించారు. త్వరలోనే అన్ని ఆధారాలతో పార్టీ అధిష్టానంకి ఫిర్యాదు చేస్తానన్నారు. అస్రా ఆప్టికల్స్ స్థల వివాదంలో మైనార్టీ కుటుంబాన్ని త్వరలోనే కలిసి సమస్య గురించి చర్చిస్తానన్నారు. అనంతపురం నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు సాధించని విధంగా భారీ మెజార్టీతో నాకు విజయం దక్కిందంటే.. దాని వెనుక మైనార్టీల పాత్ర ఎంతో ఉందన్నారు. నగరంలో మైనార్టీలకు చిన్న నష్టం జరిగినా సహించనన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా ఉంటుందన్నారు. ఎవరైనా సరే నా పేరు చెప్పి బెదిరించినా లేదా రాజకీయ ఒత్తిళ్లు చేసినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. కచ్చితంగా బాధితుల పక్షాన నేను ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

## టీడీపీ సీనియర్ నాయకుడిపై అర్బన్ టీడీపీ నాయకుల ఫిర్యాదు

**అనంతపురం ఆగస్టు 12 నవభూమి:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఓ టీడీపీ సీనియర్ నాయకునిపై సొంత పార్టీ నేతలే ఫిర్యాదు చేశారు.అర్బన్ నియోజకవర్గానికి చెందిన కీలక నాయకులంతా కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ను కలిశారు. ఆగష్టు13వ తేది అవే సంస్థ ఆధ్వర్యంలో "న్యాయపోరాటం" అంటూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిపై కుట్రలు పన్నుతున్నారన్నారు. అనంతపురంలో జరుగుతున్న అన్యాయాలు, భూకబ్జాలపై అఖిలపక్ష సమావేశం పేరుతో ప్రెస్ క్లబ్ వేదికగా చర్చావేదిక ఏర్పాటు చేస్తున్నట్లు మాకు సమాచారం అందిందన్నారు. ఈ కార్యక్రమం వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రశాంతంగా ఉన్న నగరంలో అలజడి రేపడంతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటిపై బురదజల్లే రాజకీయ దురుద్దేశం ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని వెనకుండి టిడిపి పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్న, చేయిస్తున్న వారిపై తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అన్ని అంశాలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ వారి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అర్బన్ అభ్యర్థిగా దగ్గుపాటి ప్రసాద్ వచ్చినప్పటి నుంచి ఈ కుట్రలు జరుగుతున్నాయన్నారు దగ్గుపాటిని గెలవనివ్వకుండా ఎన్నికల ముందు కుట్రలు చేస్తే.. గెలిచాక నగరంలో ఏ చిన్న సంఘటన జరిగినా దాని వెనుక ఎమ్మెల్యే ఉన్నారంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఇలాంటి బురదజల్లే కార్యక్రమాలకు ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేస్తూ.. ఆపుతూ వచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, దగ్గుపాటి అభిమానులు పాల్గొన్నారు.




## మండూరులో బ్యాంక్ అధ్యక్షుడిగా శివమణి గౌడ్ ప్రమాణ స్వీకారం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని హాజరు



**దెందులూరు ఆగస్టు 12 నవభూమి :** దెందులూరు శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆశీస్సులతో ముండూరు సొసైటీ బ్యాంకు నందు రేపు 13వ తేదీ సాయంత్రం 4:08 నిముషాలకు సొసైటీ బ్యాంకు అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయుచున్నానని మండూరు నూతన సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా ఎంపికైన వేగివాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల శివమణి గౌడ్ తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నా శ్రేయోభిలాషులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని ముండూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ కొనకళ్ళ శివమణి తెలిపారు.

## దెందులూరు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నూతన బ్యాంకు అధ్యక్షులు





**దెందులూరు ఆగస్టు 12 నవభూమి :** దెందులూరు మండలం జోగన్నపాలెం బ్యాంకు అధ్యక్షులు గా డాక్టర్ పసుమర్తి మధు,పెదవేగి మండలం ముండూరు బ్యాంక్ అధ్యక్షులుగా కొనకళ్ళ శివమణి నూతనంగా నియమితులయ్యారు వారు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ కి బొకే ను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.రైతులందరికీ రుణాలు, ఎరువులు అందించడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించి సొసైటీ ను అభివృద్ధి చెయ్యాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ బ్యాంక్ అధ్యక్షులకు సూచించారు.అనంతరం దుగ్గిరాల క్యాంపు కార్యాలయం ఉదయం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు గ్రామాలనుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, డైరెక్టర్లు కామిరెడ్డి చౌదరి. పలువురు ఉన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీలు బికె పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ



**అనంత పురం ఆగస్టు 12 నవభూమి :** అనంతపురం హిందూపురం రైల్వే సమస్యలను, హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి ఉమ్మడి అనంతపురం జిల్లాల శాసన సభ్యులతో కలిసి, కేంద్ర రైల్వే సహాయ మంత్రి వీరన్న సోమన్న ని మర్యాద పూర్వకంగా కలిసి,వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, దగ్గుపాటి ప్రసాద్, అమిల్నేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి పునర్విభజన ప్రచారాలను తప్పు:ఎమ్మెల్యే బండారు



**మాడుగుల ఆగస్టు 13 నవభూమి:** నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం రాష్ట్రం లో జిల్లా పునర్విభజన జరుగు తుందన్న సోషల్ మీడియా ప్రచారానికి తెరదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పునర్విభజన వార్తలు వాస్తవం కాదని , అధికార ప్రకటన ఏది లేదని ఆయన స్పష్టం చేశారు.అలాగే ముఖ్యంగా మాడుగుల నియోజకవర్గాన్ని అల్లూరి జిల్లాలో కలుపుతారన్న వార్తలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇది కేవలం సోషల్ మీడియా లో ద్వారా జరుగుతున్న పుకార్లేనని ఆయన చెప్పారు.ప్రజలు ఇలాంటి వార్తలు నమ్మి ఆందోళనకు గురికావద్దని సూచించారు.

## దేశ ఐక్యతకు చిహ్నం జాతీయ జెండా

**కర్నూలు నవభూమి:-** దేశ ఐక్యతకు చిహ్నం జాతీయ జెండా అని, ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగరాలని కలెక్టర్ రంజిత బాషా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటో రియంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా మహోత్సవం కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆజాదీ కా అమృత మహోత్సవంలో భాగంగా 75వ స్వాతంత్ర దినోత్సవం నుంచి ప్రతి సంవత్సరం కూడా ఆగస్టు 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా మహోత్సవం కార్యక్రమాలను నిర్వహించుకుంటు న్నామన్నా రు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని భార తదేశం నుంచి తరిమికొట్టడానికి లక్షలాది మంది స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంపచుకున్నా రని అన్నారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ పాల్గొన్నారు. సంపూర్ణతా అభియాన కింద కర్నూలు జిల్లాకు బంగారు పతకాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సంపూర్ణతా అభియాన సమ్మాన సమా రోహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంపూర్ణతా అభియాన పథకంలో భాగంగా మద్దికెర, చిప్పగిరి, హొళగుంద మండలాల్లో నిర్దేశించిన 6 సూచి కల్లో వంద శాతం ప్రగతి సాధించిన నేపథ్యంలో నీతి ఆయోగ్ కర్నూలు జిల్లాకు బంగారు పతకం ప్రకటించింది. ఇందుకు కృషి చేసిన కలెక్టర్, అధి కారులను ఎమ్మెల్సీ బీటీ నాయుడు సన్మానించారు.కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం హర్‌ఘర్ తిరంగ సెల్ఫీ పాయింట్‌ను కలెక్టర్ రంజిత బాషా ప్రారంభించి జాతీయ జెండాను చేత బూని సెల్ఫీ దిగారు.



# దొంగ ఓట్లు..దొంగ నోట్లతోనే ఎన్డీయేకి అధికారం

◆ 11 ఏళ్ళుగా దేశాభివృద్ధి శూన్యం ◆ వ్యవస్థలను గుప్పెంట్లో పెట్టుకొని పెత్తనం చేస్తున్న మోడీ ◆ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఏం లాభం

◆ అనంతపురం జిల్లా సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ

**అనంతపురం ఆగస్టు 12 నవభూమి బ్యూరో :**11 ఏళ్ల కిందట దేశానికి ఎన్నికైన ఎన్డీఏ ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకొని పాలిస్తుందని, ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అధ్యక్షత జరిగాయి.సందర్భంగా బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో వేరు కులాలు, మతాలు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటే హిందుత్వాన్ని పాటించాలని, ఆరెస్సెస్, బజరంగ్దళ్ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించి ఎన్డీఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రం జాబితాలో చేర్చి ఎన్నికల నిర్వహించడం ఈసీ కి పరిపాటిగా మారిందని, దీనికి సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చార్జి సీట్లు వేయడం బెదిరింపులకు దిగడం ఎన్డీఏ పెద్దలకు పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఎలక్షన్ బూతుల్లో రిగ్గింగ్ జరిపే వాళ్ళని ఇప్పుడు ఓటరు జాబితాలోనే పేర్లు లేకుండా చేయడం చేస్తున్నారని గుర్తు చేశారు. బీహార్లో 65 లక్షల ఓట్లు గల్లంతయితే దీనిపై పార్లమెంటు స్తంభింప చేస్తూ ఉంటే మోడీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరులో మహదేవపుర లోక్సభ కాన్స్టెన్సీ లో లక్ష ఓట్లకు పైగా గల్లంతయ్యాయని కాంగ్రెస్ అభ్యర్థి 34 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఆధారాలకు ఈసీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులు తేలు కుట్టిన దొంగలు లాగా ఉన్నారని గతంలో టిఎన్ శేషన్ చేపట్టిన సంస్కరణలను గుర్తు చేశారు. మోడీ , అమిత్షాలకు లొంగిపోయిన ఈసీ ప్రతిపక్ష ఆందోళనలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సిబిఐ, ఈడి , ఐటి , ఎలక్షన్ కమిషన్ లాంటి వ్యవస్థలు అన్నిటినీ తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షాలను నోరు మెదుపుకుండా చేస్తున్నారని అక్రమ కేసులు బనాయిస్తున్నారని , సిపిఐ మాత్రమే ధైర్యంగా మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. రైతుల సమస్యలు, ధరలు పెరుగుదల, ఉద్యోగాల కల్పన, నల్లధనం ఎక్కడికి పోయాయని నిలదీశారు. కమ్యూనిస్టులు రాబోవు రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆగస్టులో జరిగే రాష్ట్ర మహాసభలు డిసెంబర్లో జరిగే జాతీయ మహాసభల్లో పలు తీర్మానాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ తో ఒరిగింది ఏమీ లేదు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని రామకృష్ణ అన్నారు.164 సీట్లు ఇచ్చిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి చూపడం లేదన్నారు. అమరావతి పేరుతో వేల కోట్లు అప్పు చేసి తీసుకువచ్చి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు . 151 సీట్లు కలిగిన జగన్ కనీసం నెల నెల బటన్ నొక్కి జనానికి డబ్బు పంచాడని, చంద్రబాబు అలాంటిది ఏమీ చేయడం లేదని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర , రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీకి డబ్బులు తీసుకురాని చంద్రబాబు మోడీకి వంతు పాడుతున్నాడని ఆరోపించారు . రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మి గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెబుతున్న చంద్రబాబు ఆ డబ్బులు బయటకు తీసి ప్రజలకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష 75 వేల కోట్లు అప్పు తెచ్చారని గతంలో జగన్ అప్పు తెస్తే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని ఎద్దేవా చేసిన చంద్రబాబు అంతకుమించి పోయాడని మండిపడ్డారు. రాజధాని పేరుతో 78 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చి ఏం సాధిస్తారని నిలదీశారు. ఏ కార్యాలయంలోకి వెళ్లిన లంచం ఇవ్వనిదే పని జరగడం లేదని అనంతపురం ఎమ్మెల్యే లాంటి వాళ్లు భూకబ్జాలకు పాల్పడుతుంటే కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని నిలదీశారు . అనంతపురం నగరంలో లేఅవుట్లు, షాపింగ్ మాల్స్, సైకిల్ స్టాం%ు% యు చివరికి చికెన్ సెంటర్ వాళ్ళతో బెదిరింపులకు పాల్పడి గొంతు పట్టుకుని కొట్టుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు ఇలాంటి ఎమ్మెల్యేలపై ప్రభుత్వం తరఫున పార్టీ తరఫున విచారణ చేపట్టాలని చంద్రబాబుకు సూచించారు అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ ఎర్రజెండా ఉంటుందని సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు చేసేదాకా వెంటపడతామని హెచ్చరించారు.ధర్మస్థల సంఘటనపై నోరు మెదపాలి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ కర్ణాటకలోని ధర్మస్థలంలో వందలాదిమంది మహిళల శవాలు బయటపడుతుంటే ఎన్డీఏ ప్రభుత్వం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. గడిచిన 30 సంవత్సరాలుగా అక్కడ అనేక ఉద్యమాలు జరుగుతున్న ధర్మస్థల ఆలయ ట్రస్ట్ సభ్యులపై ఎలాంటి ఈగ వాలకుండా అక్కడి పోలీసులు ప్రభుత్వాలు కాపలా కాస్తున్నాయని ప్రశ్నించారు 2014 నుండి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని విధ్వంశాలు చేస్తుందని మత విద్వేషాలు రెచ్చగొట్టి మహిళలపై దాడులు జరుగుతున్న ఇప్పటివరకు మణిపూర్లో మోడీ పర్యటించకపోవడాన్ని నిలదీశారు.పి4 పిచ్చోడు చంద్రబాబు రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే లను గెలిపించి అధికారం కట్టబెట్టిన ప్రజలకు చంద్రబాబు ఊహా లోకంలో విహరింప చేస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆరోపించారు . పి4 పేరుతో పేదరిక నిర్మూలన చేస్తానని నమ్మబలుకుతున్నాడని అదో పిచ్చి వ్యవహారం అని ఆరోపించారు. వ్యవసాయాన్ని పండుగ చేయడానికి స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వ ఉద్యోగస్తులకు డిఏలు ఇతర అలవెన్సులు ఇవ్వలేని చంద్రబాబు కనీసం తన సొంత కార్యకర్తలకు సైతం కాంట్రాక్టు బిల్లు చెల్లించలేని దీన అవస్థల్లో ఉన్నాడన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసిన గుత్తేదారులకు సైతం బిల్లులు చెల్లించలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో విలువైన భూములను కార్పొరేట్ వ్యవస్థలకు దారాదత్తం చేస్తున్నాడని విజయవాడలో ఆర్టీసీ స్థలాన్ని లు లు మాల్స్ కి ఇవ్వడానికి తప్పు పట్టారు. రైతాంగ అనుకూల నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలని, ఎన్నికల విధానంలో బ్యాలెట్ పద్ధతి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ స్వాగత ఉపన్యాసం చేశారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి సిపిఐ నాయకులను వేదిక పైకి ఆహ్వానించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున వందన సమర్పణ చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజినేయులు, జాన్సన్ బాబు,ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు చంద్రనాయక్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున కార్యదర్శ వర్గ సభ్యులు ఎం.డి.సంజీవప్ప జె. రాజారెడ్డి, బి. కేశవరెడ్డి,ఎన్.శ్రీరాములు,జి.గోపాల్, పి. రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమ్మయ్య, ఎ. పద్మావతి మల్లికార్జున, టి. రంగయ్య, టీ. నారాయణస్వామి, బి. రమణ, వై. ఎల్. రామాంజనేయులు,నాగార్జున, సంతోష్ కుమార్, చిరంజీవి, పెద్దయ్య, వీరభద్రస్వామి,రాజేష్, నాగరాజు, కులయ్య స్వామి, చెన్నప్ప యాదవ్.ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. కొంట్రేష్ తదితరులు పాల్గొన్నారు.






## విజయవంతమైన ఉచిత నేత్ర శిబిరం

### నేత్ర చికిత్సకు 25 మంది ఎంపిక



**మాడుగుల ఆగస్టు 13 నవభూమి:**మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో స్థానిక సచివాలయం లో మంగళవారం ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు , ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు,స్థానిక వైద్యుడు హరి ప్రసాద్ ఆధ్వర్యం లో ఉచిత నేత్ర శిబిరం కార్యక్రమం నిర్వహించారు.ఈ ఉచిత నేత్ర శిబిరం లో వంద మందికి పైగా నేత్ర రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.అలాగే అత్యవసర నేత్ర చికిత్సకు 25 మందిని ఎంపిక చేసారు. వీరిని విశాఖ శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాలకు తరలించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా "జై జగనన్న" గళం - ప్రవాస నేతల పరిచయం





**అనంతపురం ఆగస్టు 12 నవభూమి:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రవాసాంధ్ర నేతలు కలిశారు.వివిధ దేశాల నుండి వచ్చిన నేతలను పార్టీ ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేకంగా పరిచయం చేశారు. పార్టీ బలోపేతం కోసం తమ కృషిని కొనసాగిస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలని సంకల్పబద్ధంగా పనిచేస్తామని, ప్రపంచవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు.తమను జగనన్నకు సమన్వయం చేసినందుకు ప్రవాస నేతలు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెదర్లాండ్స్ నుండి కార్తీక్ యల్లాప్రగడ, యూకే నుండి నరేష్ అనుమోలు, వెంకీ రెడ్డి, మల్లిరెడ్డి శ్రీవల్లి, నజీర్ ఖాన్, ఆస్ట్రేలియా నుండి చంద్రశేఖర్ రెడ్డి, యుఎస్ఎ%-%చికాగో నుండి శంకర్ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఎలియాస్, కువైట్ నుండి మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, సుబ్బా రెడ్డి పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరసేవ లింగాయత ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ చైర్మన్‌గా తుల్జాపూర్ స్వప్న



**అనంతపురం ఆగస్టు 12నవభూమి:** తెలుగుదేశం పార్టీ బిసి వర్గాల పక్షపాతి అని మరోసారి రుజువైందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న తెలిపారు. కూటమి ప్రభుత్వం నేడు ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ ల జాబితాలో వీరశైవ లింగాయత, లింగ బలిజ ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ గా స్వప్న ను నియమించింది. కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, హోమ్ మంత్రి అనిత, అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ కి స్వప్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకిచ్చిన బాధ్యత పార్టీ ప్రజల సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా స్వప్న తెలియజేశారు.

## నేడు విజయాంజనేయ ఆలయ ప్రారంభోత్సవం



**మాడుగుల ఆగస్టు 13 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక గాంధీ పార్క్ వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ విజయాంజనేయ ఆలయ ప్రారంభోత్సవం నేడు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు నాగోజీ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తామని చెప్పారు.అలాగే స్వామి వారి ఆలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరగనున్నట్లు ఆయన అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవం లో పాల్గొనే దంపతులు ఆలయ కమిటీ కి రూ.600 రుసుము చెల్లించాలని , పూజా సామాగ్రి కమిటీ వారే అందిస్తారని తెలిపారు.అలాగే మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు.కావున భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆలయం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి






**బాపట్ల - నవభూమి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ ) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. వెంకట మురళి అధికారులకు సూచనలు చేశారు.మంగళవారం, స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏపీఎన్ఆర్ఈజీఎస్ పనుల కింద మండలాలలో మిగిలి ఉన్న 46 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. పనులకు సంబంధించి లేబర్ బడ్జెట్ వినియోగంపై వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయకపోవడం గల కారణాల పై ఆయన ఎంపీడీవోలను ఆరా తీశారు. ఎంపీడీవోలకు ఇచ్చిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలన్నారు.ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటలో ముందు వరుసలో ఉన్నటువంటి ఎంపీడీవోలకు ఆగస్టు 15వ తేదీన ప్రశంస పత్రాలు అందజేయుటకు వారి పేర్లను ప్రతిపాదించాలని పిడి డ్వామా కు తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులకు సంబంధించి జాబ్ కార్డుల జారీ పై ఆయన ఆరా తీశారు. మండలాల్లో దిగువ స్థాయి కుటుంబాలను గుర్తించి వారికి జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు. జాబ్ కార్డు లేకపోవడం వలన వారు పొందవలసిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆయన అన్నారు.పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ పై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలాల వారీగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ విషయమై ఆయన గణాంకాలను పరిశీలించారు. బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. ప్రతి మండలంలో, మున్సిపాలిటీలో మార్గదర్శకులను గుర్తించి వారికి బంగారు కుటుంబాలను మ్యాపింగ్ చేయాలని ఆయన తెలిపారు. నీడ్ బేస్డ్ సర్వే ను వెంటనే పూర్తి చేయాలన్నారు. నీడ్ బేస్డ్ సర్వేను పూర్తి చేయని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. సర్వేను ప్రతి మండలంలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్లపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాల నమోదుపై వైద్యాధికారులను ఆయన ఆరా తీశారు. గడిచిన రెండు రోజుల్లో కొల్లూరు మండలం లో పెద్దలంక, చింతలలంక గ్రామాలలో 2 కేసులు, ఈదుపల్లి,యాజలి లో ఒక్కొక్క కేసు నమోదయిందని వైద్యాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారికి ఇస్తున్న వైద్యంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. డెంగ్యూ కేసులపై లైన్ డిపార్ట్మెంట్లన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు డెంగ్యూ కేసులపై సమీక్ష చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి మండలంలో, మున్సిపాలిటీల్లో ఎక్కడా కూడా వర్షపునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. మండలాల్లో సచివాలయ సిబ్బంది, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సిబ్బందికి డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి వారికి అందజేసి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రతి నివాస ప్రాంతాల్లో వాల్ పోస్టర్లు ఉంచాలన్నారు. ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో ఫాగింగ్, ఆయిల్ బాల్స్, స్ప్రేలు చేయాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు సిబ్బంది చేత పనిచేయించాలని, అట్లు పనిచేయని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు పనిచేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారాలను హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ లో లెగిసిని ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు. ఏ గ్రామంలోనైనా డెంగ్యూ కేసులు నమోదైతే ఆ గ్రామం మొత్తం ఇంట, బయట, కాలువలో యాంటీబయాటిక్ స్ప్రే చేయాలన్నారు. చెత్త సేకరణ పై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఎక్కువ శాతం నమోదైన మండలాల ఎంపీడీవోలను ఆయన ఆరా తీశారు. మండలాల్లో చెత్త సేకరణ విషయమై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన పంచాయతీ అధికారికి పలు సూచనలు చేశారు. జిల్లాలో టైఫాయిడ్ జ్వరాలు నమోదవుతున్నాయని, టైఫాయిడ్ జ్వరాలు సోకడానికి గల కారణం త్రాగునీటి కలుషితమే కారణమని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. త్రాగునీటి సరఫరా లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. త్రాగునీటి సరఫరా లో డ్రైనేజీ నీళ్లు కలుస్తున్నాయో లేదో పర్యవేక్షించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆయన సూచించారు. ఏ ప్రాంతంలో నైతే టైఫాయిడ్ జ్వరాలు నమోదవుతాయో ఆ ప్రాంతంలో నీళ్ల వినియోగంపై పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు నమోదైన తర్వాత తీసుకునే చర్యలకు గాను, ముందుగా చర్యలు తీసుకొని కేసులు నమోదు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిడి డ్రామా విజయలక్ష్మి, డిపిఓ ప్రభాకర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, పంచాయతీరాజ్ ఈఈ వేణుగోపాల్ రెడ్డి,బాపట్ల డిఎల్డిఓ విజయలక్ష్మి, చీరాల డిఎల్డిఓ పద్మావతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పీఎం మాధవి, అన్ని మండలాల ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**బాపట్ల -నవభూమి :** కారంచేడు లో దివ్యాంగురాలు పొదిలి దేవికా పై దాడి చేసిన వారిని శిక్షించాలని చీరాల డిఎస్పి మహమ్మద్ మోయిన ను జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల చిట్టిబాబు కలిసి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా చల్లారామయ్య మాట్లాడుతూ పొదిలి దేవికాపై దాడి చేసిన యార్లగడ్డ శ్రీకృష్ణ అతని భార్యపై 2016 దివ్యాంగుల హక్కుల చట్టం కింద సెక్షన్ 92 యాక్ట్ ప్రకారం శిక్షించాలని కోరారు. వెంటనే డిఎస్పి స్పందించి పొదిలి దేవిక మీద దాడి చేసిన వారిపై దివ్యాంగుల చట్టం 92 యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినట్లు రామయ్య తెలిపారు. దివ్యాంగుల చట్టం యాక్ట్ అమలు చేసినందుకు రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల నాయకుల తరఫున డి.ఎస్.పి మహ్మద్ మొయిన్‌కి చల్లా రామయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యు.అబ్రహం తదితరులు పాల్గొన్నారు




## ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికీ తప్పనిసరి

### వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, షేక్ అహ్మద్






**మర్రిపాడు -నవభూమి:** జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమము సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయంలో వైద్యాధికారి డాక్టర్ ఏ. గోపీనాథ్ ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలములోని సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో,అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు జవహర్ నవోదయ విద్యాలయం ఆవరణంలో విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరు క్రమము తప్పకుండా ఆరు నెలలకోసారి ఆల్బెండజోల్ మాత్రలు కచ్చితంగా తీసుకోవాలని సూచించరు తద్వారా విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా ఉంటారని,విద్యార్థులు టాయిలెట్ కు వెళ్ళే సమయములో కాళ్ళకు చెప్పులు ధరించాలని, నీళ్లు త్రాగే ముందు తినే ముందు చేతులు శుభ్రపరుచుకోవాలి ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు తద్వారా విద్యార్థులు అనారోగ్యము బారిన పడకుండా ఆరోగ్యముగా ఉంటారని , తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులకు చదువు తో పాటు క్రమశిక్షణ వుంటే చదువులో,ఆటలలో రాణించగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి షేక్. మష్కూరు అహ్మద్ మండల ఆరోగ్య విస్తరణ అధికారి షేక్.జావీద్,స్థానిక వైద్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## నేడు మాడుగులలో దేశభక్తి ర్యాలీ

### ప్రధాని పిలుపుతో ఘనంగా దేశభక్తి ర్యాలీ నిర్వహణ



**మాడుగుల ఆగస్టు 13 నవభూమి:** మండల కేంద్రం మాడుగులలో గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని పిలుపు మేరకు మన్యం జ్యోతి సేవా సంఘం ఆధ్వర్యంలో మాడుగుల గ్రామం లో నేడు (ఆగస్టు 13) దేశభక్తి ప్రభోదాత్మక (హర్ ఘర్ మే తిరంగా)ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు మండల సతీష్ మంగళవారం తెలిపారు.ఈ ర్యాలీ నీ గ్రామం లోని స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకం తో మొదలై గ్రామం లో ఊరేగింపుగా వెళ్తుందని చెప్పారు.కావున గ్రామ ప్రజలు యువత ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నవభూమి
www.navabhoomi.in
8
విజయవాడ
బుధవారం
13 ఆగస్టు,2025



# యూరియా కొరత లేదు.. ఆందోళన వద్దు

**నంద్యాల నవభూమి:**-యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందవద్దని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని న్యాయ, మైనార్టీశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ రైతులకు భరోసానిచ్చారు. నంద్యాల టెక్కె మార్కెట్‌యార్డు కార్యాలయంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి మంత్రి ఎన్ఎండీ ఫరూక్ గౌరవాధ్యక్షుడిగా హాజరయ్యారు. సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రైతాంగానికి పెరుగుతున్న అవసరాల దృష్ట్యా పొలాలకు లింక్‌రోడ్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మార్కెట్ ఆదాయ మార్గాలను పెంచుకోవాల న్నారు. టెక్కె మార్కెట్ యార్డులో రోడ్డుకు పక్కన ఉన్న షాపుల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మార్కెట్‌ను అభివృద్ధి చేసిన వారిని మరిచి కార్యాలయం నిండా ఫొటోలను పెట్టారని ఎద్దేవా చేశారు. గోస్పాడు మండలం దీబగుంట్ల సొసైటీకి మే, జూన్‌లోనే ఎరువులు ఎలా ఇచ్చారని, దీనిపై విచారణకు ఆదేశిస్తున్నామని చెప్పారు. మార్కెట్‌యార్డుకు చెందిన షాపులు, గోదాములను బహిరంగవేలం ద్వారా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. రైతు సమాఖ్యలు రైతుల కోసం నిర్వహించాలే కాని రాజకీయాల కోసం కాదన్నారు. చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ కార్యాలయ మరమ్మతులకు రూ.10 లక్షలు, కాంపౌండ్ మరమ్మతులకు రూ.10లక్షలు, టెక్కె మార్కెట్‌యార్డులో 9 షాపులు నిర్మాణాలకు రూ.58లక్షలు తదితర పనులకు రూ.1.70 కోట్లతో చేపట్టేందుకు తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కల్పన, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రంగప్రసాద్, డైరెక్టర్లు స్వామినాయక్, అజ్మీర్, నూర్‌బాషా, మదార్‌సా, రవికుమార్, విజయగౌరి, పరిమళ, అనసూయ, నాగలక్ష్మి, లీలావతి, నాగమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుంది

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి







**బాపట్ల - నవభూమి :** పరిశుభ్రతతోనే విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో మంగళవారం జరిగింది. చేతుల పరిశుభ్రంగా కడుక్కోవటంపై విద్యార్థులు ప్రదర్శన, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై ముఖ్య ప్రదర్శనలు విద్యార్థులను అంతగానో అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను కలెక్టర్ అందజేశారు. చేతులు శుభ్రంగా కడుగుకుని భోజనం చేస్తే నులిపురుగులను నివారించగలమని కలెక్టర్ చెప్పారు. భోజనం తినే ముందు, తిన్న తర్వాత, అలాగే మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులను శుభ్రంగా సోపు తో కడుగుకోవాలన్నారు. అలా చేయకపోతే సూక్ష్మజీవులు మీ చేతుల ద్వారా పొట్టలోకి వెళ్లి పలు రకాల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కడుపులో నులిపురుగులు ఉంటే రక్తహీనతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. చేతుల శుభ్రంగా కడుక్కోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించగలమని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో వైద్య సేవలు అందిస్తుందన్నారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కొరకు అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఉన్నతమైన భవిష్యత్తు కల్పించడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడానికి ప్రభుత్వమే నేరుగా మీ వద్దకు వస్తుందన్నారు. బాల్య దశలో ఆరోగ్యంగా విద్యార్థులు ఉండాలంటే మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా నులిపురుగుల మందులు వాడాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, ఆర్.బి.ఎస్.కె పీవో డాక్టర్ లలితా రాజేశ్వరి, డి సి డాక్టర్ ప్రవీణ్, డిపిఎమ్ఓ డాక్టర్ మనోజ్, డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో బి మరియమ్మ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## చెరువులకు పునరుజ్జీవం

**విశాఖపట్నం-నవభూమి:**-నగరంలో చెరువులన్నీ కనుమరుగైపోయాయి. మురుగునీటి గెడ్డలు సైతం ఆక్రమణకు గురైపోయాయి. వర్షం కురిస్తే వరద ముంచెత్తుతోంది. నీటి పారుదలకు అవకాశం లేకుండాపోయింది. అయితే శివార్లలో ఇంత దారుణ పరిస్థితులు లేవు. ఆక్రమణదారుల కన్ను పడని చెరువులు కొన్ని ఉన్నాయి. వాటిని పునరుద్ధరించాలని జిల్లా అధికారులు చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ముప్పై ఏళ్ల క్రితం పూడుకుపోయిన చెరువులు ఇపుడు నీటితో కళకళలాడుతున్నాయి. విశాఖ నగరం విస్తరించిన తరువాత శివార్లలో చెరువులన్నీ రికార్డుల్లో మాత్రమే ఉన్నాయి. స్థానిక రైతుల నీటి అవసరాలు తీర్చడానికి, పర్యావరణ సమతుల్యత పెంచి పక్షుల సంఖ్య పెంచడానికి, వలస పక్షులను పూర్వంలా రప్పించడానికి వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ ఏడాది క్రితం 'చెరువుల పునరుద్ధరణ' పథకానికి శ్రీకారం చుట్టారు. వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ కలసి ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనులు చేపడతామని చెప్పగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆమోదించారు.

# లోక్‌సభలో పలు సమస్యలపై ఎంపీ అంబికా ప్రస్తావన



**అనంతపురం ఆగస్టు 12 నవభూమి:**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ లోకసభలో పలు అంశాలను ప్రస్తావించారు.గత 10 ఏళ్లలో ఎన్డీఏప్రభుత్వం ఆధ్వర్యంలో భారత గనుల రంగం బలమైన మరియు స్థిరమైన వృద్ధిని సాధించిందని అన్నారు.2015 నుండి ఇప్పటివరకు 385 మినరల్ బ్లాక్స్‌ను వేలం వేయగా, వాటిలో 50 గనులు ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించాయి.ఇనుప ధాతు ఉత్పత్తి 2014-15లో 129 మిలియన్ టన్నుల నుండి 2024-25లో రికార్డు స్థాయి 289 మిలియన్ టన్నులకు పెరిగింది. ఈ బిల్లులోని పలు సవరణలు పారదర్శకతను పెంచడమే కాకుండా, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, రాష్ట్రాలకు అధికారం ఇస్తాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి మాట్లాడుతూలి,గత ఐదేళ్లలో రాష్ట్ర గనుల రంగం తీవ్ర వెనకడుగు వేసిందని అన్నారు. అప్పటి ప్రభుత్వ 'అనాలోచిత నిర్ణయాల వల్ల కనిజ ఇసుక అక్రమ రవాణా వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని తెలిపారు.రాష్ట్ర %+ఞా%లో గనుల రంగం వాటా 3.5% నుండి 2.7%కి పడిపోయిందన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పరిస్థితులు మారుతున్నాయని, మైనర్ మినరల్ పాలసీ 2025 ద్వారా దాదాపు 1,900 పెండింగ్ కేసులను వన్-టైమ్ సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు.లిల్ చిన్న ఖనిజాలకు ముందుగా వచ్చిన వారికి ముందుగా అనే విధానాన్ని పునరుద్ధరించడం, ప్రధాన ఖనిజాలకు పారదర్శక వేలాలను కొనసాగించడం ద్వారా పోటీ వాతావరణం ఏర్పడుతోందన్నారు.బిల్లులో చేర్చాల్సిన రెండు ప్రధాన సూచనలు:. లైమ్‌స్టోన్ రాయల్టీని ప్రస్తుత విధానంలో తవ్వకం పరిమాణం ఆధారంగా కాకుండా, సిమెంట్ ఉత్పత్తిపై ప్రో రాటాలి పద్ధతిలో వసూలు చేయాలని సూచించారు. ఇది పర్యవేక్షణ సులభతరం చేసి, రాష్ట్రానికి సరైన ఆదాయం అందుతుందని చెప్పారు2. క్లింకర్, ఫ్లై యాష్ మిశ్రమాన్ని సిమెంట్ ప్రత్యామ్నాయంగా అమ్మడం వల్ల నాణ్యత సమస్యలు వస్తాయని, కఠిన నాణ్యత ప్రమాణాలు, నియంత్రణ అవసరమని అన్నారు. ఫ్లై యాష్‌ను ఇటుకల తయారీలో ఉచితంగా అందించే విధానం ఉండాలని, ఇది మట్టి సంరక్షణ, స్థిరమైన నిర్మాణ విధానాలకు దోహదం చేస్తుందని తెలిపారు.చివరిగా, ఈ బిల్లు సమయోచితమైనది, అవసరమైనది, మరియు ప్రభుత్వ గనుల రంగంలో సాధించిన విజయాలపై ఆధారపడి ఉందని, తాను దీనిని పూర్తిగా మద్దతు ఇస్తున్నానని అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సంరక్షణ బాధ్యత అధికారులదే







**బాపట్ల - నవభూమి :** కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సంరక్షణ బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలపై పరిశ్రమల యాజమాన్యం, అనుబంధశాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం నిర్వహించారు. కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. సంక్షేమ పథకాలను కార్మికులందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆ సంఘటిత రంగ కార్మికులందరిని ఈ శ్రమ పోర్టల్ లో చేర్చాలన్నారు. మన రాష్ట్రంలోని కార్మికులు, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు విధిగా ఈ శ్రమ కార్డులు జారీ చేయాలన్నారు. ఏ పరిశ్రమలోనైనా కార్మికుడిగా పని చేస్తుంటే వారిని తప్పనిసరిగా పిఎఫ్, ఈఎస్ఐ లో రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్యపరిచి, పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులు శ్రమ దోపిడీకి గురి గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పని దినాలలో ఒకరోజుకు ఎనిమిది గంటలే పనిచేయాల్సి ఉందన్నారు. 8 గంటల పని దినాలు పక్కాగా అమలు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వారానికి ఒక సెలవు తప్పనిసరిగా ఉండాలన్నారు. జాతీయ పండుగ దినాలు, ప్రభుత్వ సెలవు దినాలను కార్మికులకు వర్తింపచేయాలన్నారు. పరిశ్రమలు, వివిధ కంపెనీలకు సంబంధించిన యజమానులకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులకు ఆన్ లైన్ ద్వారానే వేతనాలు అందించాలన్నారు. కార్మికులందరిని రాష్ట్ర ఎంప్లాయ్ మెంట్ పోర్టల్లో చేర్చాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్యపరిచి, పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కోస్తాతీర ప్రాంతాలుగా ఉన్న బాపట్ల జిల్లాలో ఆక్వా, అనుబంధ పరిశ్రమలు, తదితర పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ త్రినాథ్, డిప్యూటీ కమిషనర్ గాయత్రిదేవి, సహాయ కార్మిక శాఖ కమిషనర్ వెంకట శివప్రసాద్, సహాయ కార్మిక శాఖ అధికారి వి.సాయిజ్యోతి, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, తదితర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉరలోవ కొండ చుట్టు గల భూములు

# వెబ్ లెండ్‌లో చేర్చించాలి



**మాడుగుల ఆగస్టు 13 నవభూమి:** అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం లోని ఒమ్మలి, జగన్నాదపురం, కృష్ణాపురం, మరియు,రావికమతం మండలం లోని కొమిరి గ్రామాల్లో 6 వ విడత భూ పంపిణీలో ఉరలోవ కొండ 450 మందికి పట్టాలు ఇచ్చిన భూములకు సర్వే నెంబర్లు సరి చేసి వెంటనే వెబ్ లెండ్ లో నమోదు చేయాలని కోరుతూ మంగళవారం విజయవాడ (అమరావతి)లో ఆంధ్రప్రదేశ్ వ్యసాయ కార్మిసంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం మాడుగుల మండల కార్యదర్శి కె భవాని తదితరులు సిసిఎల్ శ్రీ జి.జయలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు.ఆ కాపీని పత్రికలకు విడుదల చేసారు.6వ విడత భూ పంపిణీ లో ఉరవ కొండ చుట్టు వందలాది మంది పేదలకు గిరిజనులకు ధళితులకు నాటి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు పట్టాలు ఇచ్చిన సర్వే నెంబర్లు గల ఏ భూములు వెబ్ ల్యాండ్ లో నమోదు అవ్వ లేదన్నారు, పట్టాలు ఇచ్చిన సర్వేనెంబర్లు కు పెదలు సాగులో ఉన్న సర్వే నెంబర్లుగల భూములకు సంభంధం లెదని తెలిపారు దీని వలన పట్టాదార్లు అందరు తీవ్ర ఆందోళన చేందుతున్నారని తెలిపారు,రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలు వలన పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దీంతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు, స్కీములు అమలు కావడం లేదన్నారు. 2016 వ సంవత్సరం నుండి అనేక పర్యాయములు వి మాడుగుల తహశీల్దార్ కు జిల్లా కలెక్టర్ కు గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల లోను అనేక సార్లు ధరఖాస్తులు పెట్టుకున్నారని తెలిపారు, దీంతో జిల్లా కలెక్టర్ అమరావతి సిసిఎల్ కు.సమస్య పరిష్కారం కోసం వ్రాయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వెంటనే సర్వే నెంబర్లు సరి చేసి వెబ్ లెండ్ లో వెంటనే నమోదు చేయాలని ఇప్పటికె సాగులో ఉండి పట్టారు ఇవ్వని వారి అందరికీ పట్టాలు మంజూరు చేయాలని కోరారు, ఇప్పటికే పట్టాలు ఇచ్చిన పేదలు అందరు ఈ భూములు తప్ప మరి ఏ ఇతర భూములు లేవని తెలిపారు ఈ భూముల పై అదారపడ్డ పేదలు అందరు ఇప్పటికే గత నలబై సంవత్సరాలు గా సాగులో ఉన్నారని తెలిపారు ఈ భూముల్లో జీడీ మామిడి ఇతర పంటలు పండించు కుంటు జీవనోపాధి పోందుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా సిసిఎల్ స్పందించి వెంటనే పేదలకు ఇచ్చిన భూములు అన్ని సర్వే నెంబర్లు సరిచేసి వెబ్ లెండ్ లో నమోదు చేయాలని వినతి.పత్రంలో వారు పేర్కొన్నారు.

# వర్షాభావం తీవ్రం

**విశాఖపట్నం, నవభూమి:**-నైరుతి రుతుపవనాల సీజన్‌లో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాలు కురవాల్సిన సమయంలో ఎండలతో ప్రజలు మాడుతున్నారు. నగరంతోపాటు గ్రామీణ ప్రాంతంలో వర్షాభావంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రుతుపవనాల సీజన్‌లో జూన్ ఒకటో తేదీ నుంచి సోమవారం వరకూ 300.9 మి.మీ.కుగాను 184 (38.9 శాతం తక్కువ)మి.మీ. వర్షపాతం నమోదైంది. వర్షాభావంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.జిల్లాలోని 11 మండలాల్లో ఈ సీజన్‌లో ఇప్పటివరకూ సగటున 18 రోజులే వర్షం కురిసింది. మే నెలలో జిల్లాలో 86.2 మి.మీ.కుగాను 107.7 మి.మీ. (25 శాతం ఎక్కువ) వర్షపాతం నమోదైంది. వర్షం జోరు జూన్ నెల ప్రవేశంతో మందగించింది. ఆ నెలలో చాలా రోజులు వర్షాలే లేవు. చివరి వారంలో వర్షాలు కురిశాయి. దీంతో జూన్ నెలలో 109.6 మి.మీ.కు గాను 89.03 మి.మీ. (సాధారణం కంటే 18.4 మి.మీ.లు) వర్షపాతం నమోదైంది. పద్మనాభం మండలంలో 43 శాతం, ములగాడలో 36 శాతం, సీతమ్మధారలో 28.5 శాతం తక్కువ నమోదు కావడంతో భూగర్భజలాలపై ఒత్తిడి పెరిగింది. ఈ నెలలో సగటున 12 రోజులే వర్షాలు కురిశాయి. వ్యవసాయ శాఖ అధికారుల చెప్పిన వివరాలు మేరకు ఒక ప్రాంతంలో ఒకరోజు 20 మి.మీ. వర్షం కురిస్తే దానిని ఒక వర్షపు రోజుగా పరిగణిస్తారు. అంటే దీనినే ఒక దుక్కి వర్షంగా/పదును వర్షంగా పిలుస్తారు.జూలై నెలలో వర్షాభావం మరింత పెరిగింది. జూలైలో 139.8 మి.మీ.కు 86.83 మి.మీ. (సాధారణం కంటే 37.9 శాతం) వర్షపాతం కురిసింది. ఈ నెలలో కేవలం ఏడు రోజులు వర్షం రోజులుగా నమోదయ్యాయి. జూలైలో విశాఖ రూరల్‌లో 53.5, గాజువాకలో 45.5, పెందుర్తి, మహారాణిపేటలో 42.7, గోపాలపట్నంలో 41.9 శాతం తక్కువ నమోదైంది. ములగాడలో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదుకాగా మిగిలిన మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. ఇక ఆగస్టు నెలలో సోమవారం వరకు మొత్తం 11 రోజుల్లో రెండు, మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాలు తప్ప మిగిలిన రోజులు అసలు వర్షాలే లేవు. ఈనెల 8, 9 తేదీల్లో జిల్లాలో దాదాపు అన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిశాయి. అధికారిక లెక్కల మేరకు నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభం నుంచి అంటే జూన్ ఒకటో తేదీ నుంచి సోమవారం వరకూ జిల్లాలోని 11 మండలాల్లో 300.9 మి.మీ.లు వర్షపాతానికిగాను 184 మి.మీ. (38.9 శాతం తక్కువ) వర్షపాతం నమోదైంది. వర్షాలు లేకపోవడంతో జిల్లాలో ఖరీఫ్ సాగుపై ప్రభావం చూపింది. బోర్ల కింద మాత్రమే వరి సాగు చేస్తుండగా చెరువులపై ఆధారపడిన పొలాల్లో నాట్లు పడలేదు. మెట్టపంటల సాగు కూడా లక్ష్యాల మేర సాగలేదు. వర్షాభావంతో నగరంలో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగింది. పీఎం పాలెం, మధురవాడ, ఆరిలోవల్లో ఇప్పటికే కొన్నిచోట్ల బోర్లు ఎండిపోయాయి. మరికొన్నిచోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో అపార్టుమెంట్లలో ఉండే వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నరు. జిల్లాలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో 5,406 హెక్టార్లకుగాను 1,275 హెక్టార్లలో (23.6 శాతం) మాత్రమే పంటల సాగు అయింది. 4,696 హెక్టార్లలో వరి సాగు లక్ష్యం కాగా 878 హెక్టార్ల (18.7శాతం) పడ్డాయి. నూనె గింజల పంట 522 హెక్టార్లకుగాను 323 హెక్టార్లు (61.3 శాతం) లో సాగుచేశారు. కాగా ఈనెల 13వ తేదీన ఉత్తరకోస్తాకు ఆనుకుని బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనంపై రైతులు, ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

# ఎన్‌సిసి క్యాంటీన్‌లో మాజీ సైనికుల కోసం సౌకర్యాలు పెంచాలి



**బాపట్ల - నవభూమి :** గుంటూరు ఎన్‌సిసి క్యాంటీన్‌లో మాజీ సైనికుల కోసం సౌకర్యాలు పెంచాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఎన్‌సిసి గ్రూప్ కమాండెంట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కల్నల్ దూబేని కోరారు.గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ కమాండెంట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కల్నల్ దూబే,బాపట్ల గుంటూరు పల్నాడు జిల్లాల మాజీ సైనిక సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సైనికులు,వీరనారీమణులు,మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాంటీన్‌లో ఉద్యోగస్తులుగా మాజీ సైనికులను మాజీ సైనికుల వితంతువులను తీసుకోవాలన్నారు. తొలగించిన వీరనారీమణులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని,క్యాంటీన్‌లో నిత్యావసర వస్తువులు కొరత లేకుండా చూడాలని సీనియర్ మాజీ సైనికులను,మహిళలను గంటల తరబడి ల్కెన్‌లలో నుంచో బెట్టకుండా సరైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర అధ్యక్షులు,మూడు జిల్లాల అధ్యక్షులు వినిపించిన సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి,తన పరిధిలోని సమస్యలను వెంటనే నివృత్తి చేస్తానని మిగిలిన సమస్యలపై ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించుటకు ప్రయత్నిస్తానని తెలియజేయడం సంతోషదాయకం అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులుగా రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు,పల్నాడు జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య,గుంటూరు జిల్లా అధ్యక్షులు గోవిందరావు,గుంటూరు అధ్యక్షులు పెద్ది వెంకట రామిరెడ్డి,ఉమ్మడి గుంటూరు జిల్లా సెక్రెటరీ నరసింహం,పొన్నూరు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మస్తాన్,చిలకలూరిపేట అసోసియేషన్ సత్యనారాయణ రెడ్డి,తెనాలి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ సుభాని,నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్,వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్,బాపట్ల జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముహమ్మద్ ఆయుబ్,చెరుకుపల్లి అసోసియేషన్ అధ్యక్షులు టి.సుబ్బారావు,తెనాలి అసోసియేషన్ అధ్యక్షులు కనపర్తి మహారాజు, తెనాలి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వీరబ్రహ్మం,బాపట్ల అసోసియేషన్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్ మాజీ సైనిక సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సిఐ రాంబాబు దాడి



**బాపట్ల - నవభూమి :** పేకాట స్థావరంపై బాపట్ల టౌన్ సీఐ రాంబాబు తన సిబ్బందితో మంగళవారం రాత్రి మెరుపు దాడి చేశారు. పట్టణంలోని పటేల్ నగర్ రెండవ లైన్ లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 పేకాట రాయుళ్ళను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి 4300 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# వైసిపి పట్ల ప్రజల ఆదరణ చూసి కూటమి ప్రభుత్వం దాడులకు పాల్పడుతుంది

### వైసిపి నాయకుల ఆవేదన

**అమలాపురం - నవభూమి:** ప్రజలు వైసిపిని ఆదరించడం ఓర్వలేక కూటమి ప్రభుత్వం దాడులకు పూనుకుంటు అక్రమ అరెస్టుల చేయిస్తుందని వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. అమలాపురం నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డా:పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యం లో అమలాపురం పట్టణ వైసిపి అధ్యక్షులు సంసాని చంద్ర శేఖర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో అక్రమ అరెస్టులను ఖండించారు.కూటమి ప్రభుత్వం దాడులను అరికట్టాలని డిమాండ్ చేసారు. అనంతరం కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి క్యూర్ ఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరిస్త బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఎం ఎల్ సి బొమ్మి ఇశ్రాయేల్ నియోజకవర్గ పరిశీలకులు పేరి శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు , రాజోలు నియోజకవర్గ పరిశీలకులు మట్టపర్తి నాగేంద్ర పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ చిత్రపు రామకృష్ణ రాజి రమేష్ ,ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు తోరం గౌతం మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

